TIMES OF VARTHA (22-08-2025)_times of varha main (13-2).qxd 8/22/2025 9:13 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 22 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 23 పేజీలు 08 వెల : 6/-


## ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి

# నామినేషన్ దాఖలు..

- రిటర్నింగ్ అధికారికి నాలుగు సెట్ల పత్రాలు సమర్పించిన బి.సుదర్శన్ రెడ్డి
- పాల్గొన్న ఖర్గే, సోనియా, రాహుల్ పలువురు నేతలు



న్యూఢిల్లీ : ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పార్లమెంట్‌లో రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రెటరీ జనరల్ సిపి మోడీకి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీపీఐ(ఎం) ఎంపీలు కె.రాధాకృష్ణన్, జాన్ బ్రిట్టాస్, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, ఎస్పీ కీలకనేత రాంగోపాల్ యాదవ్, డీఎంకే నేత తిరుచ్చి శివ, టీఎంసీ ఎంపీ శతాబ్ధిరారు, శివసేన ఎంపీలు సంజరు రౌత్, గణపతి సావంత్, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తదితరుల సమక్షంలో బి.సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. 160మంది ఎంపీలు ప్రతిపాదిస్తూ, బలపరుస్తూ సంతకాలు చేశారు. రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలను పరిశీలించి, రసీదు స్లిప్‌ను అందజేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 9న జరుగనున్న విషయం విదితమే. ఈ ఎన్నికల్లో ఆయన అధికార ఎన్డీఏ కూటమి అభ్యర్థి సి.పి రాధాకృష్ణన్‌తో పోటీ పడుతున్నారు. రాధాకృష్ణన్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేసిన విషయం విదితమే. ఉపరాష్ట్రపతి ఎన్నిక కేవలం వ్యక్తి గురించి మాత్రమే కాదనీ, భారతదేశం ఆలోచన గురించి అని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేసే గౌరవం తనకు లభించిందని అన్నారు. రాజ్యాంగంలో పొందు పరిచిన విలువల పట్ల లోతైన అవగాహన, బాధ్యత, అచంచలమైన నిబద్ధతతో తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. పార్లమెంట్ సమగ్రతతో పని చేసే, అసమ్మతిని గౌరవించే, సంస్థల స్వతంత్రత, న్యాయంగా ప్రజలకు సేవ చేసే భారతదేశం ఆలోచనను పునరుద్ధాటించేందుకు పోటీలో ఉన్నా నని ఆయన నొక్కి చెప్పారు. తాను ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే తన పాత్రను నిష్పాక్షికంగా, గౌరవంగా నిబద్ధతతో నిర్వర్తిస్తానని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఈ గణతంత్ర ప్రజాస్వామ్య సం ప్రదాయాల్లో పాతుకు పోయిన పౌరుడిగా నా ప్రజా సేవ, దేశంలోని నిజమైన బలం ప్రతివ్యక్తి గౌరవం, రాజ్యాంగ నైతికత రక్షణ, మన వైవిధ్యంలో ఏకత్వం లో ఉందని తనకు నేర్పిందని చెప్పారు. రాజ్యసభ చైర్మెన్‌గా ఉ పరాష్ట్రపతి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అత్యున్నత సంప్రదాయాలను పరిరక్షించే బాధ్యతను నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.



## దక్షిణాదికి న్యాయం చేయండి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర దక్షిణ రాష్ట్రా లు దేశ ఆదాయానికి గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, జాతీయ ఆదాయంలో వాటి వా టాకు తగిన విధంగా నిధుల పంపిణీ జరగ డం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేసారు. తమకు జరిగే అ న్యాయాన్ని భర్తీ చేసేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న పరిహార సెస్సు కొనసాగించి, దా నివల్ల సమకూరే మొత్తాన్ని పూర్తిగా ఆయా రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించారు. జీఎస్ టి కౌన్సిల్ ఏర్పాటు చేసిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌లలో సభ్యుడైన భట్టి విక్రమార్క, గురువా రం ఢిల్లీలో మాట్లాడుతూ జీఎస్‌టి ప్రవేశపెట్టి న సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14 శాతంగా ఉండటంతో, వార్షికంగా 14 శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వృద్ధి రేటులో లోటును పూరించడానికి, రాష్ట్రాలు స్థిరంగా 14శాతం వృద్ధిని సాధించేందుకు, మొదటి 5 సంవత్సరాల పాటు జీఎస్టీ పరిహారం అందించే విధానం అమలులోకి వచ్చిందని వివరించారు. అయితే, ఇప్పటి వరకు 14శాతం వృద్ధి స్థిరపడలేదని, ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9శాతం మధ్యలోనే ఉందని తెలిపారు. జీఎస్టీ రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ, రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా రక్షించే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లేకపోతే, పరిహార సెస్సును రద్దు చేసి, సిగరెట్లు, మద్యం, విలాస వస్తువుల వంటి 'సిన్' లేదా లగ్జరీ ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు ప్రస్తుత స్థాయికి పెంచి, అదనంగా లభించే ఆదాయాన్ని రాష్ట్రాలకు కేటాయించాలన్నారు. దీనివల్ల సాధారణ పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గడంతో పాటు, పేద, మధ్యతరగతి సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగించగలదని పేర్కొన్నారు. జీఎస్‌టి ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14 శాతంగా ఉండటంతో వార్షికంగా 14 శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు 14 శాతం వృద్ధి స్థిరపడలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9 శాతం మధ్యలోనే ఉ ందని తెలిపారు. జీఎస్‌టి సంస్కరణలలో భాగంగా రేట్ రేషనలైజేషన్ ప్రతిపాదనకు మద్దతు తెలిపినా దానికి సరైన పరిహార యంత్రాంగం ఉండాలని భట్టి విక్రమార్క సూచించారు.



## కాళేశ్వరం నివేదికపై చర్యలేంటి?

**ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు**

**కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై వాదనలు.. విచారణ నేటికి వాయిదా**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ నివేదికపై చర్యలు ఎలా ఉ ంటాయో తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చ చేశాక ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటారా? లేదంటే అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ముందే చర్యలపై నిర్ణయం తీసుకుంటారా? అని ఆరా తీసింది. కీలకమైన ఈ అంశంపై శుక్రవారం జరిగే విచారణలో వివరాలు తెలపాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇప్పటికిప్పుడే జవాబు చెప్పలేమని అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి చెప్పడంతో విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ సారధ్యంలో విచారణ కమిషన్ ఏర్పాటు జీవో 6ను, కమిషన్ గత నెల 31న సమర్పించిన నివేదికలను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రి టి. హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. గురువారం చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్లతో కూడిన డివిజన్ బెంచ్ ఎదుట సుదీర్ఘ వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆర్యం సుందరం, దామా శేషాద్రి నాయుడు వాదించారు. కమిషన్ నివేదిక ఏకపక్షంగా ఉంది. సాక్షిగా విచారణకు పిలిచి వివరాలు కోరితే పిటిషనర్లు కమిషన్‌కు చెప్పారు. ఇతర సాక్షులు అభియోగాలు చేసి ఉంటే ఎంక్వయిరీస్ ఆఫ్ కమిషన్ యాక్ట్-1952లోని సెక్షన్ 8-బి కింద పిటిషనర్లకు నోటీసు ఇవ్వలేదు. తమపై ఆరోపణలు చేసిన వాళ్లను క్రాస్ ఎగ్జామ్ చేసేందుకూ కమిషన్ నోటీసులు ఇవ్వలేదు. కమిషన్ విచారణకు ఆఖరి సాక్షి కేసీఆర్. అప్పటికే తమపై ఎవరైనా ఆరోపణలు చేసి ఉంటే ఆ విషయాలపై కమిషన్ కేసీఆర్‌ను ప్రశ్నించాలి. అలా చేయలేదు. ప్రతిపక్షంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై లేనిపోని విమర్శలు చేసింది. అధికారంలోకి రాగానే మేడిగడ్డ పిల్లర్ బీటలు వారడాన్ని అడ్డం పెట్టుకుని విచారణ కమిషన్‌ను నియమించింది. కుట్రతో 2024 మార్చి 14న జీవో 6 ద్వారా కమిషన్

మిగతా 8లో..

## రూ.400 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై హైడ్రా మరోసారి కొరడా ఝుళిపించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో ఆక్రమణలను తొలగించింది. మెటల్ చార్మినార్ నమూనాకు ఎదురుగా హైటెక్‌సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని ఉన్న 3వేల చదరపు గజాల ప్రభుత్వ స్థలం సహా మొత్తంగా 16వేల చదరపు గజాల విస్తీర్ణంలోని పార్కులు, భారీ హోటల్ షెడ్డు, రహదారులపై ఉన్న ఇతర ఆక్రమణలను గురువారం హైడ్రా బుల్డోజర్లు నేలమట్టం చేశాయి. 1995లో మాదాపూర్‌లో 22 ఎకరాల విస్తీర్ణంలో 100 ప్లాట్లతో జూబ్లీ ఎన్‌క్లేవ్ పేరిట ఓ లేఅవుట్ అభివృద్ధి చేశారు. దీన్ని 2006లో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఈ లేఅవుట్‌లో నాలుగు పార్కులున్నాయి. వీటిలో 8500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు పార్కులు కబ్జా అయ్యాయి. అలాగే 5 వేల చదరపు గజాల మేర రహదారిని ఆక్రమించారు. ఆక్రమణలు తొలగించిన 16వేల చదరపు అడుగుల స్థలం విలువ రూ.400 కోట్ల వరకు ఉంటుందని హైడ్రా ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా జూబ్లీ ఎన్‌క్లేవ్ లే అవుట్‌లోని పార్కు స్థలాలను నిబంధనల ప్రకారం జీహెచ్ఎంసీ పేరిట గిఫ్ట్ డీడీ చేయగా ప్రజావసరాల కోసం రహదారులు కేటాయించారు. పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారని జూబ్లీ ఎన్‌క్లేవ్‌కు చెందిన ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. లే అవుట్ పత్రాలు, డాక్యుమెంట్లు పరిశీలించి కబ్జా జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. ఆక్రమణలన్నీ తొలగించి పార్కు స్థలాలను కాపాడినట్లు అక్కడ బోర్డు ఏర్పాటు చేశారు. స్థలాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్టు సంస్థ పేర్కొంది.

## మూసీ దోపిడీని అడ్డుకుంటాం..

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్ర భుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏ ర్పాట్లు చేసి, మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే, ఇ ప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టిమేట్స్ ను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని కే టీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీళ్లను హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అలాగే, కొండపోచమ్మ సాగర్ నుండి గండిపేట చెరువుకు గోదావరి నీళ్లను తరలించడానికి 2022 లోనే 1,100 కోట్లతో ప్రతిపాదనకు ఆమోదం కూడా కేసీఆర్ ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు. మూసీ నదిలో చేరే 2000 ఎంఎల్ (మిలియన్ లీటర్స్ పర్ డే) మురుగు నీటిని శుద్ధి చేయడం కోసం మొత్తం 36 ఎస్టీపీల (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసిందీ కేసీఆర్ ప్రభుత్వమేనని కేటీఆర్ తెలిపారు. మూసీ నదిలో 5 కిలోమీటర్ల మేర నాగోల్ ప్రాంతంలో సుందరీకరణ పనులు చేపట్టి, మూసీ నది ఒడ్డున ఉప్పల్ భగాయత్ లో శిల్పారామాన్ని ఏర్పాటు చేసిందీ గత ప్రభుత్వమేనని వివరించారు. మూసీ అభివృద్ధి కోసం మొత్తం రంగం సిద్ధం చేసి, రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డిపిఆర్ (డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారు చేస్తే, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టిమేట్స్ ను రూ. 1,50,000 కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఈ ప్రజాధనం దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతామని, దాన్ని ఖచ్చితంగా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపుతూ తమ పదవిని కాపాడుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం తాపత్రయ పడుతోందని, దానికి 'నగర అభివృద్ధి' అనే అందమైన ముసుగు వేసుకుందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ఇవన్నీ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఒక వైపు నోరు తెరిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని పచ్చి అబద్ధాలు చెబుతూ, మరోవైపు అదే కాళేశ్వరంలో అంతర్భాగమైన కొండపోచమ్మ సాగర్ నుండి గోదావరి నీటిని తీసుకుంటామని చెప్పడం కూడా విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు. ఒకవైపు కాళేశ్వరంపై అబద్ధాలు చెబుతూ, మరోవైపు అదే ప్రాజెక్ట్ నుంచి నీళ్లను వాడుకుంటామనడం కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ నీతికి నిదర్శనమని పేర్కొన్నారు.

TIMES OF VARTHA (22-08-2025)_times of varha main (13-2).qxd 8/22/2025 9:13 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## జాతీయస్థాయి క్రీడలకు నలుగురు విద్యార్థులు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్



హైదరాబాద్‌లోని ఆలే నరేంద్ర స్టేడియం, గౌలిపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తాడుయుద్ధ (టగ్ ఆఫ్ వార్) పోటీల్లో భిక్కనూర్ జడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులు మెరిశారు. ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. U/17 విభాగంలో పదో తరగతి చదువుతున్న జి. అనసంతోష్, బి. సుశాంత్, U/15 విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న బి. మహేష్, డి.రామచరణ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు మహారాష్ట్రలోని షిర్డీ నగరంలో ఈనెల 23 నుంచి 28 వరకు జరిగే జాతీయ స్థాయి తాడుయుద్ధ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థులను జాతీయస్థాయికి చేర్చడంలో కృషి చేసిన పీడీ వై. నరసింహారెడ్డిని ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించింది.

## నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ పాఠశాల లతో విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను



నియమించి, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గడ్ పూర్ గ్రామంలోని పల్లె దవాఖానా ను సందర్శించి, మందుల నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వైద్యులు, సిబ్బంది వృద్ధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. చిన్న గోపాల పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్య బోధన తోపాటు విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ గ్రామంలోని ఎస్సి కాలనీలో జ్వరం బారిన పడిన 10 మంది నివాసం ప్రాంతాలను హౌసింగ్ పిడి బన్సీలాల్ తో కలిసి పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకంతో శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని, నీటిని కాచి, చల్లార్చి, వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ సిహెచ్ అంజిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ సిహెచ్ అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం, ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో



నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేద ఇంటి విద్యార్థికి దాతలు పారిశ్రామికవేతలు సహకరించాలి

- పర్యావరణ పరిరక్షణలో రెండు దశాబ్దాలుగా విశేష సేవలు అందిస్తున్న పర్యావరణవేత్త
- సామాజిక బాధ్యతతో పర్యావరణ కార్యకర్త కుమార్తె ఉన్నత విద్యకు ఆర్థిక సాయం కోసం విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పర్యావరణ పరిరక్షణలో రెండు దశాబ్దాలుగా విశేష సేవలు అందిస్తున్న పర్యావరణవేత్త గూడూరు జనార్దన్ రెడ్డి తన కూతురు ఉన్నతవిద్య కొనసాగించేందుకు ఫార్మా కంపెనీల సహాయం కోరారు. "ఇరవై సంవత్సరాలుగా నేను పర్యావరణ ఎన్జీవోగా ఆంధ్రప్రదేశ్, తెలం గాణ రాష్ట్రాల్లో పనిచేస్తున్నాను. అరబిందో ఫార్మా, దివిస్ ఫార్మా, ఎట్రో ఫార్మా, ఎంఎస్ఎన్ ఫార్మా, నాట్కో ఫార్మా, రెడ్డి ల్యాబ్స్, సైమన్ ఫార్మా వంటి అనేక ప్రముఖ పరిశ్రమలు విస్తరిం చేటప్పుడు, కొత్త ప్రాజెక్టులు మొదలయ్యేటప్పుడు ప్రజా అభిప్రాయ సేకరణలో ముందుండి పాలుపంచుకున్నాను. అనేక కంపెనీలకు మద్దతు ఇచ్చాను. పర్యావరణం, ప్రజల అభిప్రా యం, పరిశ్రమల అభివృద్ధి – ఈ మూడు మధ్య సమతౌల్యం సాధించేలా కృషి చేశాను" అని గుర్తుచేశారు. ప్రస్తుతం నా కూతురు గూడూరు వెన్నెల విశ్వవిద్యాలయంలో చదువుకుంటూ ఉండగా, సుమారు రూ. 30 లక్షల ట్యూషన్ ఫీజులు, ఇతర ఖర్చుల కోసం అవసరమవు తున్నాయని తెలిపారు. "ఇప్పటివరకు నేను పరిశ్రమలకు, సమాజానికి సేవ చేశాను. ఇప్పుడు నా కూతురు చదువుకోసం మీ సహాయం అత్యవసరం. ఫార్మా కంపెనీలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల ద్వారా లేదా ఫౌండేషన్ స్పాన్సర్‌షిప్ రూపంలో ఆర్థిక సాయం చేస్తే, ఒక విద్యార్థి భవిష్యత్తు నిలబడుతుంది. ఇది సమాజానికే లాభం చేకూర్చే పెట్టుబడి అవుతుంది" అని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం బృందం..

### అక్రిడిటేషన్ కమిటీ, ఎస్సీ కమిషన్ లో భాగస్వామ్యం కై విజ్ఞప్తి

### మాదిగ జర్నలిస్టు పోరం ఫౌండర్,రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను గురువారం హైదరాబాదులోని సచివాలయంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు పోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధుల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3 వేలకు పైగా మాదిగ, అనుబంధ కులాల జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. వృత్తి నిర్వహణలో జర్నలిస్టులకు దాడులు, బెదిరింపులు నిత్య కృత్యమవుతున్న నేపథ్యంలో బాధితుల్లో భరోస నింపేందుకు, దాడుల ఘటనలు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేందుకు ఎస్సీ కమిషన్ కమిటీ సభ్యులుగా భాగస్వామ్యం కల్పించడంతోపాటు లో మాదిగ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కమిటీలో అవకాశం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.

## గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు నిధులు కేటాయించాలి

### సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు అత్యవసర నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాగారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ అక్తర్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది పదిహేను రోజుల నుండి విపరీతంగా వర్షాలు కురుస్తున్నందున వరద తాకిడికి గ్రామీణ డ్రైనేజీ వ్యవస్థ మొత్తం దెబ్బతిన్నదని, మురుగు కాలువలు పుడుకుపోయి వీధుల వెంట నీటి గుంటలు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. చెత్త చెదారం, బురద,ఈగలు,దోమలకు నిలయాలు గా మారి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. త్రాగునీటి వ్యవస్థ కూడా పూర్తిగా దెబ్బతిని పోయిందని తెలియజేసినారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుచుటకు గ్రామ పంచాయతీ ల వద్ద తగినన్ని నిధులు లేనందువలన పారిశుద్ధ్య వ్యవస్థ మొత్తం దెబ్బతిన్నదని ఆయన అన్నారు. అందుకని ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీలకు పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు అత్యవసర నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రభుత్వం



నిధులు కేటాయించని పక్షంలో భవిష్యత్తులో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సహకారంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, డివిజన్ నాయకులు మామిడి సుధాకర్, రాయల రాజ్ కుమార్, శిరీష,వెంకన్న,రాము తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ఆర్టీసీ డిపోలో నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీ ఏం

### మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటలవరకు డిపో డీ ఏం హరి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి ఆర్టీసీ డిపో పరిధిలో తిరిగే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల కు ఏమైనా సమస్య లు ఉంటే నేరుగా డిపో డీ ఏంకు తెలియజేసేందుకు తేదీ.22.08.2025 శుక్రవారం డయల్ యువర్ ఆర్టీసీ డీ ఏం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కూకట్ పల్లి డిపో మేనేజర్ డీ. హరి గురువారం ఒక ప్రకటన లో తెలియజేసారు. మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటలవరకు ఫోన్ లో తాను అందుబాటులో ఉంటానని, ప్రయాణికులు, సంప్రదించవ లసిన ఫోన్ నెంబర్ 9959226151 కు మీ యొక్క సమస్యలు, సలహాలు, సూచనలు, తెలియజేయాలనీ డిపో డిఏం హరి తెలియజేసారు..

## వి 9 కార్యాలయాన్ని సందర్శించిన మందకృష్ణ మాదిగ

### ప్రజా సమస్యలపై వి 9 కృషి అభినందనీయం

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వి 9 న్యూస్ చానల్ కార్యాలయాన్ని గురువారం సామాజిక కార్యకర్త, పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను వి 9 న్యూస్ చానల్ చైర్మన్ వి అరుణ్ కుమార్ ఘన స్వాగతం పలుకుతూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వి 9 చేస్తున్న కృషిని గుర్తిస్తూ, ప్రజా సమస్యలపై వి 9 చేస్తున్న కృషి అభినందనీయమని చానల్ కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, అణగారిన వర్గాల సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. బాధితుల పక్షాన ధైర్యంగా ఎల్లప్పుడూ ఉంటూ, ప్రజా సమస్యలపై ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. వి 9 న్యూస్ చానల్ సామాజిక సమస్యలను ప్రజా వేదిక పైకి తీసుకు వస్తూ, అణగారిన వర్గాలకు గొంతుకగా ప్రజల విశ్వాసం, గౌరవం పొందుతుందని కొనియాడారు. మాదిగ రిజర్వేషన్ పోరాటాలు, వికలాంగుల సమస్యలు తదితర పోరాటాలకు మీడియా అండగా ఉంటూ వచ్చిందని గుర్తు చేశారు. మీడియా అండతో సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారెడ్ల శ్రీనివాస్, మంచిర్యాల మున్సిపల్



మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, జర్నలిస్టులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (22-08-2025)_times of varha main (13-2).qxd 8/22/2025 9:13 AM Page 3



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్**


వర్ధన్నపేట,ఆగస్టు21,టైమ్స్ఆఫ్ వార్త:




ఉల్లాస్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అన్నారు. గురువారం వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివో సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎం.శ్రీధర్, ఏపిఏం రమణ చారి లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

గ్రామాలలో 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాల సహకారంతో నిరక్షరాసులైన వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు పదిమందికి ఒక వాలెంటర్ ను ఏర్పాటుచేసి చదువు నేర్పించాలని సూచించారు. సాయంత్రం అంగన్‌వాడీ భవనాల్లో తరగతులు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోడల్ అధికారులుగా వ్యవహరించా లని తెలిపారు. గ్రామాల వారిగా అక్షరాస్యతా లక్ష్యాలను నిర్దేశించి, అంగన్‌వాడీ, సామాజిక భవనాలను అందుబాటు లో ఉంచి శిక్షణను ఇవ్వాలని కోరారు. వీఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. వాలంటీర్ టీచర్లు, ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకునేవారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు. ఆర్పీలు గుడికందుల సురేష్, జి.శివకుమార్ లు ఉపాధ్యా యులకు వివోఏలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్, వివోఏల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బో బాబాయ్, కుక్కల బెడద..





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలో విధుల్లో జన వాసుల మధ్య విచ్చలవిడిగా తిరగడంతో పలువురు కుక్కకాటుకు గురు అయినారు. కుక్కల బెడద లేకుండా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ధోబీ ఘాట్ పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయండి..

**జెడ్ సి ఆపూర్వ చౌహన్ కు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీనీ ఆనుకుని ఉన్న రజక సంఘం వారి ధోబీ ఘాట్‌లో గతంలో స్లాబ్ నిర్మాణం పూర్తి అయినది మిగతా పనులు పూర్తి చేయుట కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా జోనల్ కమిషనర్ ఆపూర్వ చౌహన్ ని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి నిధులు మంజూరు చేయమని వినతి పత్రం ఇవ్వడం జరిగింది జోనల్ కమిషనర్ గారు స్థానిక సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచి బిక్షపతి రజక సంఘం నాయకులు బాగయ్య, తదితరులు పాల్గొన్నారు....

## మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రానున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని, వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉ ఒడేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు.సోషల్ మీడియాలో వ్యాపించే అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దన్నారు. అనంతరం మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ, చేయూత కార్యక్రమం..

**ప్రభుత్వ మండల అప్పర్ ప్రైమరీ స్కూల్ కు వాటర్ ప్యూరిఫైర్ అందజేత..**

**పాల్గొన్న జనసేన నాయకులు : ప్రేమ్ కుమార్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి




కేపీహెచ్ బి కాలనీ రెండవ రోడ్‌లో గల ప్రభుత్వ మండల అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ వారి ఆధ్వర్యంలో జరిగిన చేయూత, కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని ఆధునిక వాటర్ ప్యూరిఫైర్ ను వారి చేతుల మీదగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కి అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండాలని మంచి ఉద్దేశముతో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెగా సిటీ డిస్టిక్-320ఏ గవర్నర్ డి.కోటేశ్వరరావు, వి.సత్యనారాయణ రావు , ఎం.అనిల్ కుమార్, సభ్యులు చేసిన సేవా దృక్పదమునకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలిగినిడి ప్రసాద్ , సుంకర సాయి , అంజి,విస్సు, పాపారాయుడు , బాబురావు,రాము ,నాగేశ్వరరావు, హరి,సురేష్ , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు...

# పత్తి రైతులకు గులాబీ రంగు పురుగుపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చింతకాని గ్రామం నందు పత్తిరైతులకు గులాబీ రంగు పురుగుపై అవగాహన ఎల్ డి సి మరియు కేవైఆర్టి సంయుక్త కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర , ఎల్ డి సి మధుసూదన్ రావు,కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ టీ. పావని పాల్గోన్నారు. మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ చంద్ర మాట్లాడుతూ ఎల్ డి సి మరియు కేవైఆర్టి సంయుక్త ఆధ్వర్యంలో ఈ విధమైన కార్యక్రమం ఏర్పాటు చేయటం మంచి పరిణామం అని అయితే పత్తిలో ఏ విధమైన యాజమాన్యం పద్ధతులు అవలంబించాలి అనేదానిపై వారు మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని రైతుల విత్తిన 45 రోజుల నుండి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించాలని అనంతరం లింగాకర్షణ బుట్టలు అమర్చి వరుసగా మూడు రోజులు బుట్టలతో ఎనిమిది తల్లి రెక్క పురుగులు పడటం గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, మరియు గడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి. మందులు ఉదయం పూట పదిగంటలోపు ఏడు గంటల లోపు పిచికారి చేయాలని వారు చెప్పినారు .అదేవిధంగా ఎల్ డి సి కంపెనీ ప్రతినిధి మధుసూదన్ రావు మాట్లాడుతూ పత్తి నాణ్యతను పెంచుకోవడానికి గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు పంపిణీ చేస్తున్నామని వారు చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమంలో కేవికే ఇంచార్జి కోఆర్డినేటర్ టీ. పావని మాట్లాడుతూ ప్రతి పంట జనవరి తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ చేనులో ఉంచకూడదు అని పంటకు నీరు ఎరువులు పెట్టి పంట కాలాన్ని పొడిగించకూడదని పత్తిలో నాణ్యతను పెంచుకోవడానికి ఈ లింగాకర్షణ బుట్టలు విరివిగా రైతులు వాడాలని వారు పేర్కొన్నారు. అనంతరం కారుణ్య సంస్థ ప్రతినిధి మధుసూదన్ రావు మాట్లాడుతూ మరిన్ని కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస, చింతకాని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు కల్యాణి,తేజ,అయేషా, తహియ,రాము, , కార్తీక్, రైతులు పాలుగొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే వేడుకలకు బండి రమేష్ ఆహ్వానం..

**కూకట్ పల్లి చిరంజీవి అభిమాన సంఘం సభ్యులు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆగస్టు 22వ తారీఖున మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే వేడుకలు కెపిహెచ్ బి, టెంపుల్ బస్ స్టాప్ వద్ద జరుగుతున్న నేపథ్యంలో టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని ఆహ్వానించిన కూకట్ పల్లి చిరంజీవి అభిమాన సంఘం సభ్యులు..



## మహంకాళి నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించడం జరిగింది. కాలనీ లో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాట్లాడుతూ ప్రగతి నగర్ నుండి నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా జరుగుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుందని తెలియచేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జీహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందు బాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో లద్దే నాగరాజు, దాతి రమేష్, నిరంజన్, షౌకత్ అలీ మున్నా, గురునాథ్, కాశప్ప, కాంతప్ప, విజయ్, రాకేష్, హీరా లాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బిహారీ యువకుడు అనుమానాస్పద మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



పనికోసం హైదరాబాద్ వచ్చిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. మృతుడు బీహార్‌లోని ఉపేంద్ర కోడా (30)గా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఉపేంద్ర కోడా రెండు రోజుల క్రితమే బాలా నగర్‌లోని రంగారెడ్డి నగర్‌లో ఉన్న వెర్టెక్స్ ఇంజినీర్స్‌లో పనికి కుదిరాడు. గురువారం ఉదయం, వర్షపు నీరు పోవడానికి కాలువ తవ్వుతున్న సమయంలో, ఉపేంద్ర అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి కుప్ప కూలి పడిపోయాడు. వెంటనే అతడితో పాటు ఉన్న తోటి కార్మికులు ఉపేంద్రను సమీపంలోని సౌజన్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం బిబిఆర్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. బిబిఆర్ ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ఉపేంద్ర మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు దినేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక వచ్చాక తెలుస్తాయని బాలానగర్ డిఐ సక్రమ్ తెలిపారు.

## ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా లింగం ,చిట్టూరి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల ప్రెస్ క్లబ్ నూతనఅధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికైన లింగం రాంబాబు, చిట్టూరి నరేష్ , ఉపాధ్యక్షులుగా నందు ఎన్నికైనారు , ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
22-08-2025


# పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వర్షాకాలం భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మండల ఎంపీడీవో ఏన్ రాజేశ్వర్ సూచించారు. గురువారం ఆయన మండలంలోని అందుగుల పేట గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి, సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, ప్రభుత్వం మారదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలని, నీటిని కాచి, చల్లార్చి, వడపోసి తాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల సంక్షేమంపై దృష్టి సారించాలి

**తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,**

**అడ్వకేట్ రాజలింగం మోతే**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతే కోరారు. గురువారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఈమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖను పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వయో వృద్ధుల శ్రేయస్సు, ఆరోగ్యం, భద్రతపై దృష్టి సారించాలని,వారి జీవన నాణ్యతను మెరుగుపర్చేందుకు సమాజం తీసుకోవాల్సిన చర్యలను ప్రోత్సహించాలని కోరారు. వారి మానసిక, శారీరక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, మానవీయతతో కూడిన వృద్ధాశ్రమాలు నిర్మించాలన్నారు. ప్రైవేట్ వృద్ధాశ్రమాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని, వయోవృద్ధులు సమయం గడిపేందుకు ప్రత్యేక డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒంటరితనంతో బాధపడుతున్న వృద్ధులకు మానసిక ఆరోగ్య సలహాలు ఇవ్వడానికి కౌన్సిలింగ్ కేంద్రాలను సైతం ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా వయో వృద్ధుల న్యాయ పరిరక్షణ కోసం రక్షణ చట్టాలను అమలు చేయాలని కోరారు.

# బాధితునికి రూ.లక్ష చెక్కు అందచేత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన సాయి కుమార్ తండ్రి సాయిలు అను ఇతను ఆర్బిఐ డిఇఎ ఫండ్ వారి సహకారం తో ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవేర్నెస్ మీటింగ్ లో పాల్గొన్నందున పి ఎం ఎస్ బి వై, జెజె బీ వై ఇన్సూరెన్స్ చేసుకోవడం జరిగింది. కాగా ఇతనికి ఆక్సిడెంట్ అయి పాక్షికా అంగవైకల్యం అయింది. కెనరా బ్యాంక్ దుర్గి బ్రాంచ్ మేనేజర్ సందీప్ చేతుల మీదుగా గురువారం రూ.లక్ష చెక్కును వీరి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి మంచి పనులు చేస్తున్న ఎస్ ఎస్ టి డైరెక్టర్ అలాగే పిఎంలకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గి బ్రాంచ్ బ్యాంక్ సిబ్బంది, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ బాలకృష్ణ, పర్వయ్య, అనుదీప్ లు పాల్గొన్నారు

కోలుకోలంటుంది కోలాటం,
మనుషుల ఊపిరి అయిపోయింది మా డప్పుల దరువు.
బతకడం నేర్పింది మా బతుకమ్మ,
భక్తి మార్గం చూపింది మా రామదాసు.
ప్రేమతో ఎత్తిన భవనం ఎల్లమ్మ,
ఊరిని చల్లగా చూసుకుంటున్నది పోచమ్మ.
గుట్ట మీద కాపలాగా ఉన్నాడు నరసయ్య,
అడవిని రక్షిస్తున్న సమ్మక్క-సారక్క.
మా దాహం తీర్చింది మంజీరా,
మా పల్లెల్ని తడిపింది గోదావరి.
మాకు అన్నం పెట్టింది కామారెడ్డి,
అగ్గిపెట్టెల చీర నేసింది సిరిసిల్ల.
ఆనకట్ట కట్టింది రుద్రమ్మ,
గోల్కొండ కట్టింది కాకతీయులు.
నిజాం బానిసత్వాన్ని తరిమికొట్టింది మా పోరాటం,
పోరాటాల పుట్టునీళ్లు తెలంగాణ.
విద్య నేర్పింది మా విద్యాశాల,
బాట చూపింది మా గురువులు.
దొరల వరుసను తిప్పికొట్టింది మా ఉద్యమ గీతం,
మా గడ్డ కోసం ఇచ్చిన బలిదానం.
నేడు కులం-మతం-భాష-వర్గం తేడా లేకుండా
పొట్ట నింపుతోంది మా తెలంగాణ తల్లి.
అలాంటి గడ్డమీద మాకు తాగుడు సాంప్రదాయం కాదు,
మేము సోమరిపోతులం కాదు.
తెలంగాణ అంటే
సాహిత్యం, పోరాటం, కలలకు పుట్టిన గడ్డ.



-ఇప్పనూరి సాయి శంకర్ వరప్రసాద్

-ఇప్పనూరి సాయి శంకర్ వరప్రసాద్

# శిశు మందిర్ పాఠశాలలో సువర్ణ ప్రాశన సంస్కారం మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం ఆవరణలో గురువారం నాడు సరస్వతి విద్యాపీఠం ఆదేశాల అనుసారం సువర్ణ ప్రశన సంస్కారంమహోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సువర్ణ ప్రాశ న సంస్కారం కార్యక్రమం విశిష్టత. సువర్ణ అంటే బంగారం ప్రాశన అంటే తినడం అని అర్థం. దీని వల్ల లాభాలు. ఇది నోటి ద్వారా పిల్లలకు అందించాలి. ప్రస్తుత కాలంలో కల్తీ, వ్యర్థం లేకుండా ఉన్నటువంటిది. విద్యార్థులలో రోగ నిరోధక శక్తి పెంచి, వ్యాధుల బారిన పడకుండా మన విద్యార్థులని రక్షిస్తుంది. సువర్ణ ప్రాశన మితిమీరిన ఒత్తిడిని, కలుషిత వాతావరణం, కల్తీ ఆహారం పురుగుమందుల వాడకం మొబైల్ , టీవీ, ఎలక్ట్రానిక్స్ వస్తువుల వినియోగం వంటి నేటి కాలంలో పిల్లల్లో రోగనిరోధక శక్తిపై దృష్టి పెట్టడం తల్లిదండ్రులు చేయవలసిన మొదటి పని. అందుకోసమే ఈ కార్యక్రమాన్ని మా సరస్వతీ విద్యాపీఠం ప్రారంభించింది. ఇందులో భాగంగా ఈరోజు మా పాఠశాలలో ఈకార్యక్రమంప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ బాన్సువాడ పాఠశాల ప్రధానాచార్యులు నాగిరెడ్డి తో పాటు మాతాజీలు, ఆచార్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆట స్థలాన్ని శుభ్రం చేయించాలి : టీజీవీబీ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ క్రీడ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని టీజీవీపీ, మండల అధ్యక్షుడు భరత్ ,విద్యార్థి సంఘ నాయకులుగ్రామపంచాయతీ కార్య నిర్వహణ అధికారి మహేష్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. భారీ వర్షాల కారణంగా మైదానంలో పిచ్చి మొక్కలు పెరిగి క్రీడలు ఆడేందుకు వీలు లేకుండా పోయిందని వివిధ పోటీ పరీక్షలకు ప్రాక్టీస్ అవుతున్న అభ్యర్థులు అక్కడ ప్రాక్టీస్ చేయలేకపోతున్నారని క్రీడాకారుల సౌకర్యార్థం తక్షణమే చర్యలు తీసుకొని క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

# బాల్యదశలో ప్రేమ పేరుతో మోసపోవద్దు

**విద్యార్థులకు సూచనలు ఇచ్చిన ఎస్సై రాజశేఖర్...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు గురువారం బీర్కూర్ ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం కళా ప్రదర్శన నిర్వహించింది. విద్యార్థుల్లో చైతన్యం కలిగించేలా నేర నిరోధక అవగాహన కార్యక్రమం చేపట్టారు. సైబర్ నేరాలు, మూఢ నమ్మకాలు, బాల్యదశలో ప్రేమ వల్ల కలిగే నష్టాలపై పోలీస్ కళాబృందం పాటలు, నాటికల ద్వారా విద్యార్థులకు చక్కని సందేశం అందించింది. "ప్రేమ పేరుతో మోసపోకుండా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలి" అని బీర్కూర్ ఎస్సై రాజశేఖర్ విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అమ్రు, హెడ్ కానిస్టేబుల్ రామంచ, తిరుపతి, బ్లూకోట్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బోర్లం క్యాంపు వద్ద బస్సు ఢీకొని ఒకరు మృతి

**మరొకరికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు .. పరిస్థితి విషమం...**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంప్ గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు టీవీఎస్ ఎక్సెల్ ఢీకొని ఒకరు మృతి చెందగా. మరొకరు తీవ్ర గాయాల గురై ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సోమల నాయక్ తండా క చెందిన గోవిందు, రాములు నాయక్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, అతివేగంగా వాహనం నడపడంతో బాన్స్వాడ నుంచి కామారెడ్డికి వెళ్తున్న ఆర్టిసి బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే బాన్స్వాడ మండలం సోమ్లా నాయక్ తాండకు చెందిన గోవింద్ అక్కడికక్కడే మృతిచెందగా, రాములు నాయక్ తీవ్ర గాయాలకు గురికావడంతో ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు, రాముని నాయక్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. బాన్సువాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# మండల గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించిన ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ గ్రామానికి చెందిన మండల గంగాధర్ అనారోగ్యం తో గురువారం నాడు మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్ద లేని లోటు తీర్చే విధంగా వారి కుటుంబ సభ్యులందరికీ ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు,



# షీ టీమ్‌తో మహిళలు, పిల్లలకు భద్రత,భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ హైమ తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు జిల్లా షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ హైమ మాట్లాడుతూ, ముందుగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలకు, లోన్ యాప్ లకు గురవుతున్నారని, వాటి జోలికి పోకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, జ్యోతి, సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (22-08-2025)_times of varha main (13-2).qxd 8/22/2025 9:13 AM Page 5

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
22-08-2025


# భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

**కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**ఆలూర్ పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ఎరువుల గోడౌన్, తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం పనుల పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఆలూర్



ఆలూరు మండలంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా కల్లడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. స్థానికంగానే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని, డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, గర్భిణీల నమోదు, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు.

**పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ హాజరు విధానం పరిశీలన**

అనంతరం కలెక్టర్ కల్లడి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. నూటికి నూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, టెక్నికల్ విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని అన్నారు. ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాలల హెచ్.ఎం నాగరాజును ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో ఏవైనా కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించారా..? అని ఆరా తీశారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం ఉన్న పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

**స్టాక్ మిగిలి ఉన్నప్పుడే కొత్త స్టాక్ తెప్పించుకోవాలి**

సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ మిగిలి ఉన్నప్పుడే, కొత్త స్టాక్ తెప్పించుకోవాలని ఎరువుల గోడౌన్ నిర్వాహకులకు సూచించారు. గ్రామంలో నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణ చర్యల గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించేలా చూడాలని, తద్వారా పంచాయతీకి ఆదాయం కూడా సమకూరుతుందని అన్నారు.

**భూభారతి దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలి**

ఆలూరు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ రమేష్ ను ఆదేశించారు. ఆలూరులో నూతనంగా చేపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ ఎం. గంగాధర్, స్థానిక అధికారులు ఉన్నారు.

# బాలసదనం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాల సదనం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాల సదనం భవనం నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు నిర్మాణ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి, పనులను త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టచ్ హాస్పిటల్‌కి అంతర్జాతీయ గౌరవం

**ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కు డాక్టర్ రాజేష్ బుర్కుండే ఎంపిక**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టచ్ ఆసుపత్రికి అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. మలేషియాలోని కౌలాలంపూర్ నగరంలో మే 4, 5, 2026 తేదీలలో జరగనున్న 4వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కార్డియాలజీ అండ్ కార్డియోవాస్క్యులర్ రీసెర్చ్ లో స్పీకర్‌గా టచ్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ రాజేష్ బుర్కుండే ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతిష్టాత్మకమైన ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య నిపుణులు, పరిశోధకులు పాల్గొనబోతున్నారని తెలిపారు. దేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్న డాక్టర్ రాజేష్ కార్డియాలజీ రంగంలో తన అనుభవం, పరిశోధనలపై ముఖ్యమైన ప్రసంగం ఇవ్వనున్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఇప్పటివరకు అనేక క్లిష్టమైన ప్రొసీజర్స్ విజయవంతంగా పూర్తి చేసి అనేకమంది ప్రాణాలను రక్షించారని తెలిపారు. ప్రత్యేకంగా టచ్ ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక అడ్వాన్స్ క్యాత్ లాబ్ తో అనేక హృదయ సంబంధిత అత్యవసర సేవలను విజయవంతంగా అందిస్తున్నారన్నారు. టచ్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ రాజేష్ బుర్కుండే అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కు ఎంపిక కావడం తోపాటు, ఆసుపత్రిలో అందిస్తున్న అద్భుతమైన సేవలకు అంతర్జాతీయ వేదికపై గుర్తింపు లభించడం అందరికీ గర్వకారణమని తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ రాజేష్ బుర్కుండే, టచ్ ఆసుపత్రి టీమ్‌కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి



**సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి ప్రజలను అనారోగ్యాల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ నగరంలోని మెజారిటీ డివిజన్ లలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ జరగడం లేదన్నారు. డెంగ్యూ, మలేరియా ఇలాంటి విష జ్వరాల కేసులు పెరుగుతున్నాయన్నారు. కుక్కలు, కోతుల సమస్య నగరవాసులను తరచూ ప్రమాదాలకు గురిచేస్తుందన్నారు. డ్రైనేజీ పైప్ లైన్, తాగునీటి పైప్ లైన్ లు లీకేజీలకు గురై తాగునీరు కలుషితమవుతుందన్నారు. ఈ కలుషితమైన నీరు తాగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా పారిశుద్ధ్యం మౌలిక సౌకర్యాల కోసం ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి, వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలన్నారు. నగరంలోని 60 డివిజన్లలో దోమల మందు ఫాగింగ్, పిచికారి రెగ్యులర్ గా చేయించాలన్నారు. సరిపడా యంత్రాలను, సామాగ్రిని అందివ్వాలని డిమాండ్ చేశారు. నగర శివారు, లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ, డ్రైనేజీ, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. నగరవాసుల్ని తీవ్ర ఇబ్బందులు పెడుతున్న కోతులు, కుక్కల సమస్యను పరిష్కరించాలన్నారు. పైప్ లైన్ ల లీకేజీలను అరికట్టి, నగరవాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, పార్టీ నగర నాయకులు విటల్, టియుసిఐ జిల్లా నాయకులు గంగాధర్, కిరణ్, నాయకులు అమూల్య, సాయిలు, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు ముందస్తు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి..

**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలో గ్రామాల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని ఎస్.ఐ నాగుల్ మీరా స్పష్టం చేశారు.మండపం ఏర్పాటు చేసే స్థలదాత అంగీకార పత్రం,విద్యుత్ శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమర్పించాలన్నారు. వినాయక మండపాల వద్ద డిజె సౌండ్ కు అనుమతి లేదని,ప్రజలంతా నియమ నిబంధనలను గౌరవిస్తూ పోలీస్ శాఖను సంప్రదించి మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలని ఎస్. ఐ నాగుల్ మీరా కోరారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మత్కేపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థికశాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు చెక్కులు లబ్ధిదారుల చేతికి చేరాయి. ఈ సందర్భంగా కొల్లి వెంకయ్యకు రూ.57,500, చారపులమడుగు పుష్పలతకు రూ.40,000, కొల్లి బానుమతికి రూ.34,000, దేవిశెట్టి రోశమ్మకు రూ.30,000, గోద లాలయ్యకు రూ.30,000 సహాయనిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, మాజీ సర్పంచ్ తిరుపతి అంజయ్య, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్, గోద వెంకన్న, బొల్లి కొండ వెంకట్ నారాయణ, వలమల వెంకటరామయ్య, కొల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయులకు అండగా సిరి ఫౌండేషన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నిస్సహాయ స్థితిలో ఉండి సహాయం కోసం ఎదురు చూస్తే ప్రతి ఒక్కరికి సిరి ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ మల్లికార్జున నగర్ కు చెందిన సంధ్యవేణి నాగమణి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, నాగమణి హైబీపీతో మెదడులో రక్తం గడ్డ కట్టడంతో కరీంనగర్ కెల్విన్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసి, చికిత్స అందించడం జరుగుతుందని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నాగమణి కుటుంబ సభ్యులకు దాతల సహాయంతో సేకరించిన 12,150 రూపాయలు అందజేయడం జరిగిందని తెలిపారు. నేటి యువత సేవా కార్యక్రమాలలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ఉప్పు శేఖర్, సంతోష్ కుమార్, స్థానిక నాయకులు సతీష్, జిలకర మహేష్, సుధాకర్ లు పాల్గొన్నారు.

# వేలాల స్టాక్ యార్డ్ నుండి ఇసుక బజార్‌కు ఇసుక తరలించేందుకు అనుమతి మంజూరు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని జైపూర్ మండలం వేలాల స్టాక్ యార్డ్ లో ఉన్న ఇసుకను టిజిఎండిసి సాండ్ బజార్ కు తరలించేందుకు అనుమతి మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వేలాల స్టాక్ యార్డు లో ఉన్న 20 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను టిజిఎండిసి సాండ్ బజార్ కు కేటాయించడం కొరకు సమర్పించిన ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఇసుక బజార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, నిరంతర వర్షపాతం కారణంగా జిల్లాలో ఇసుక సేకరణలో అంతరాయం ఏర్పడిందని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ముతక ఇసుక అవసరం ఉన్నందున జిల్లాకు పంపిన ప్రతిపాదన మేరకు, నీటిపారుదల శాఖ, టిజిఎండిసి జిల్లా రికార్డుల ప్రకారం, ప్రస్తుతం వేలాల స్టాక్‌యార్డ్‌లో అందుబాటులో ఉన్న సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను కేటాయించి, రవాణా చేయడానికి అనుమతించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెరిగిన బొగ్గు కార్మికుల సెటిల్మెంట్ ఇన్ అలవెన్స్ పెరిగింది

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కోలిండియాలో జులై 31న నిర్వహించిన 481వ సిఐఎల్ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ పెంపునకు ఆమోదించగా, దీనికి సంబంధించిన ఉత్తర్వులను గురువారం కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం నాన్-ఎగ్జిక్యూటివ్ కేడర్ ఉద్యోగులకు వారి పదవీ విరమణ సమయంలో చెల్లించాల్సిన సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ మొత్తాన్ని ఒక్కొక్కరికి ప్రస్తుతం ఉన్న 12,000 రూపాయల నుండి 20,000 రూపాయలకి పెంచారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రానున్నాయి. దీని కొరకు రిటైర్డ్ కార్మికులు క్వార్టర్ వేకెషన్ సర్టిఫికెట్ సమర్పించాలి.లోకల్ గా సెటిల్ అయ్యేవారికి ఇది వర్తిస్తుంది. 36 కిలోమీటర్లు దాటి సెటిల్ అయ్యేవారికి వారి బేసిక్ ని బట్టి చెల్లిస్తారు.కోల్ ఇండియాలో అమలు చేయనున్న ఈ ఉత్తర్వులను సింగరేణిలోనూ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
22-08-2025


# "సమాజానికి సేవలందించి పుడమి తల్లి రుణం తీర్చుకుందాం"

- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో "మీ అండ్ మై బడ్డీ" పేరుతో మొక్కలు నాటి సంరక్షిస్తాం
- మహిళా సాధికారత కోసం లెర్నింగ్ సెంటర్
- నిమ్స్ లో చిన్నారులకు పీడియాట్రిక్ హార్ట్ సర్జరీలు ఉచితం
- రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ డాక్టర్ ఎస్. వి. రామ్ ప్రసాద్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో ఎన్నో రకాల అణగారిన వర్గాలు, నిస్సహాయులు, నిరాదారులు, పేద ప్రజలు ఉన్న ఈ సమాజానికి తమ అమూల్యమైన సేవలను అందించి జన్మనిచ్చిన ఈ పుడమి తల్లి రుణం తీర్చుకుందామని 3150 రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్. వి. రామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక పర్యటన అనంతరం స్థానిక వంశీ ఇంటర్నేషనల్ హెూటల్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూయార్క్ దేశంలో స్థాపించిన రోటరీ క్లబ్ ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా ఉందని తెలియజేయడంలో సంతోషిస్తున్నాను అన్నారు. సుమారు 200 లకు పైగా దేశాలలో రోటరీ క్లబ్ తమ సేవలను అందిస్తుందన్నారు. సామాజిక సేవలకు రోటరీ క్లబ్ అంకితమై ప్రజాదరణ పొందుతున్న క్లబ్లలో ఒకటని చెప్పడంలో గర్వపడుతున్నాను అన్నారు. ఇందుకు ప్రధానంగా పోలియో మహమ్మారిని నిర్మూలించడంలో రోటరీ క్లబ్ పాత్ర కీలకమైందన్నారు. ప్రపంచ దేశాల్లోనే పోలియో నిర్మూలన కోసం పాటుపడిన ఏకైక సంస్థ రోటరీ క్లబ్ అని గుర్తు చేశారు. రోటరీ క్లబ్ సేవలను, పారదర్శకతను నాయకత్వ విధానాలను, అంకిత భావాన్ని గుర్తించి గత 15 సంవత్సరాలుగా 4 స్టార్ రేటింగ్ పొందిందని చెప్పారు. అయితే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు గుంటూరు, ప్రకాశం ఈ రెవెన్యూ జిల్లాలతో కలిపి మొత్తం రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గా పరిగణిస్తుందని వివరించారు. ఇందులో భాగంగా ఈ జులై నెల నుంచి వచ్చే 2026 జూన్ వరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు గాను ఆయనను గవర్నర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసారి హ్యాపీ స్కూల్స్ పేరుతో ప్రభుత్వం పాఠశాలలకు మౌలిక వసతులను కల్పిస్తూ అందులో చదివే పేద విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా దూరప్రాంతాల నుంచి వచ్చే బాలికల కోసం ఉచితంగా సైకిళ్ళు పంపిణీ, మహిళా సాధికారతలో భాగంగా కుట్టుమిషన్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, గర్భవతులకు పౌష్టికాహారం, విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ అందజేయడంతో పాటు పర్యావరణ సమతుల్యం కోసం రోటరీ క్లబ్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతుందన్నారు. ఇటీవల ఉత్తరకాశి, అమెరికా దేశంలో వైపరీత్యాలు నెలకొన్న సందర్భాన్ని గుర్తు చేస్తూ పర్యావరణ సమతుల్య లోపం లేకుండా చూడాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. నేటి సమాజంలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం చెట్లను నరకడం వల్ల అడవుల్లో జీవించే జంతు జీవాలు ఆహారం లేక జనావాసాల్లోకి వస్తున్న పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కోటి చెట్లు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ నేపథ్యంలో "మీ అండ్ మై బడ్డీ" పేరుతో మొక్కను నాటి ఆ మొక్కతో స్నేహం చేస్తూ స్నేహపూర్వకంగా ఆ మొక్కను పెంచి వృక్షంగా అయ్యేవరకు దానిని కాపాడడం జరుగుతుందన్నారు. దీనివల్ల సమాజానికి ఆ వృక్షం పండ్లు ఫలాలు, నీడ, ప్రాణవాయువు ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే డ్రోన్ ద్వారా అడవుల్లో వివిధ రకాల పండ్లను ఇచ్చే విత్తనాలను చల్లే సీడ్ బాల్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇదిలా ఉండగా మహబూబ్నగర్, నల్గొండ ప్రాంతాల్లో చెక్ డాంలను నిర్మించి నీటిని నిలువ చేసి రైతులకు, జీవకోటికి నీటి సౌకర్యం కల్పించే కార్యక్రమం చేపట్టిందన్నారు. అదేవిధంగా పేద విద్యార్థుల చదువు కోసం ఖరీదైన లాప్టాప్ లు కొనలేని వారికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కేవలం రూ. 12 వేలకే లాప్టాప్ అందజేస్తూ నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఇన్స్టాల్మెంట్ చెల్లించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. దీంతోపాటు కృత్రిమ కాలు, చెయ్యి అమరికలు చేసే విధంగా జర్మనీ నుంచి తెప్పించిన ఈ కృత్రిమ పరికరాల అమరికలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆర్థిక స్థోమత లేని పేద ప్రజలు డయాలసిస్ సమస్య తలెత్తిన సందర్భంలో కేవలం రూ. 300లకే ఈ డయాలసిస్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు లెర్నింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆర్థిక స్వాలంబన దిశగా రోటరీ క్లబ్ పయనిస్తుందన్నారు. అలాగే హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో సుమారు మూడు కోట్ల తో ఏర్పాటుచేసిన పేద చిన్నారుల కోసం పీడియాట్రిక్ హార్ట్ సర్జరీలు ఉచితంగా చేస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ అంతర్జాతీయ స్థాయి లో కుల మతాలకు, జాతులకు అతీతంగా సేవలందిస్తున్నామని వివరించారు. ఈ సేవా కార్యక్రమాల్లో సమాజం సైతం భాగస్వాములై ఈ పుడమి తల్లి రుణం తీర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఎమ్. జైపాల్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు పాకాల నరసింహ రావు, గంజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణం రాకాసి పేట్ లో గల ఇందూర్ పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు. పిల్లనగ్రోవి ఊదుతూ విద్యార్థులు సందడి చేశారు. తమ పిల్లల వేషధారణలను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, భక్తి పాటలు, శ్రీకృష్ణ తులాభారం, కృష్ణుడి జీవితాన్ని వర్ణించే నృత్య నాటకాలను ప్రదర్శించడం పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు పాల ఉట్టిని కొట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూరు విద్యాసంస్థల అధినేత, ట్రాస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందూర్ పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ.. కృష్ణ జన్మాష్టమి వంటి పండుగలను జరుపుకోవడం వల్ల విద్యార్థులు భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం విలువలను అభినందించడానికి సహాయ పడుతుందని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ప్రైవేట్ విద్యాసంస్థల అధ్యక్షులు హరికృష్ణ, పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నగరంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఉదయం ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. ఆర్యనగర్, ప్రగతినగర్, ఖిల్లా రోడ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. విధులకు హాజరైన శానిటేషన్ సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను నిశితంగా పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని నివాస ప్రాంతాలలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చూడాలన్నారు. డ్రైనేజీలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలని అన్నారు. ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ విభాగం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ పక్కాగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

## "జర్నలిస్టులకు ఆర్థిక సహాయం"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించారు. వివిధ కారణాలతో పేరెంట్స్ ను కోల్పోయిన జర్నలిస్టు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 3 వేల చొప్పున నగదు ఆర్థిక సహాయం అందించారు. బ్యాంక్ లో ఫిక్స్ డ్ డిపాజిట్ ద్వారా వచ్చే వడ్డీని జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఎవరైనా మరణిస్తే సొసైటీ ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో భాగంగా పెండింగ్ లో ఉన్న 19 మందికి ఈ సహాయం అందించారు. ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గంగా రెడ్డి రాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్‌లను అభినందించిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్





నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన 9 మందిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించారు. పోలీసు కమిషనర్ తెలంగాణ రాష్ట్ర డిజిపి దేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ గా తొమ్మిది మంది ప్రమోషన్ పొంది నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్న పీసీ లకు హెచ్ సి లుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిలో సి. హెచ్. రాములు, పీసీ (1754) సిరికొండ పోలీస్ స్టేషన్, పి. కిరణ్ గౌడ్ పీసీ (1753) ఇందల్ వాయి పోలీస్ స్టేషన్, కె. కిషన్ పీసీ (1707) డిచ్పల్లి పోలీస్ స్టేషన్, పి. అర్జున్ పీసీ (1720) నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్, ఎస్. సత్పాల్ సింగ్ పీసీ (878) ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, నిజామాబాద్, టి. శ్రీనివాస్ పీసీ (1752) ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్, డి. సీనా పీసీ (1758) రైల్వే (ఓడి), బి. శ్రీనివాస్ పీసీ (1688) సైబర్ క్రైమ్ పి.ఎస్ నిజామాబాద్, ఏ. క్రిష్ణయ్య పీసీ (1689) రైల్వే (ఓడి) హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వారిలో ఉన్నారు.

## "గోల్ హనుమాన్ ఆలయం పురాతన, మహిమలు గల దేవాలయం"

**అభివృద్ధి చేసే అవకాశం ఆంజనేయస్వామి కల్పించారన్నారు**

**కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి**

**కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణంలోని గోల్ హనుమాన్ ఆలయం చాలా పురాతన, ఎన్నో మహిమలు గల దేవాలయం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గోల్ హనుమాన్ ఆలయ కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు. నిజామాబాద్ పట్టణ కేంద్రంలోని గోల్ హనుమాన్ దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం జరిగింది. గోల్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గా బండారి నరేందర్, డైరెక్టర్లుగా తోడుపునూరి రామ్మోహన్, గుండ సుధీర్, కరిపె లింగం, క్యాసారం విజయకుమార్, ఉప్పరి స్వప్న, గంట జ్యోతి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ గోల్ హనుమాన్ ఆలయం చాలా పురాతన, మహిమలు గల దేవాలయం ఉన్నారు. ఆంజనేయ స్వామివారు తనకు ఆలయాల అభివృద్ధి చేసే అవకాశం కల్పించారన్నారు.

ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని, హనుమంతుని కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని, దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని, కోరుకున్న వారి కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నూడా చైర్మన్ కేశ వేణు, నరాల రత్నాకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కళాశాలలో పాట రచన మెళకువలుపై అతిథి ఉపన్యాసం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల కొరవి గోపరాజు తెలుగు విభాగం ఆధ్వర్యంలో "పాట రచన మెళకువలు" అనే అంశంపై గురువారం అతిథి ఉపన్యాసం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సినిమా రంగంలో, టివి రంగంలోనే కాక సోషల్ మీడియాలో కూడా ఎందరో గాయకులు తమ ప్రతిభ చేత సెలబ్రిటీస్ అవుతున్నారని, వయసుతో సంబంధం లేకుండా గొప్పగా రాణిస్తున్నారని, ఆస్కార్ అవార్డులు కూడా అందుకుంటున్నారని అన్నారు. ఆవిధంగా విద్యార్థులు మీ సామర్థ్యాలు మెరుగు దిద్దుకోవాలని అన్నారు. ముఖ్య వక్త సిర్పా లింగం పాట రచన మెళకువలపై విస్తృతోపన్యాసం చేశారు. పాటలో ఉండే మౌలికమైన అంశాలు, లక్షణాలు, వ్యక్తీకరించే విధానాలు, సంగీత పరమైన అంశాలతో ఎన్నో రకాల పాటలను ఉదహరిస్తూ విద్యార్థులకు చక్కటి అవగాహనను కలిగించారు. తెలుగు శాఖ అధ్యక్షులు లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి గేయం, గీతం పాట, బేధాలను, లక్షణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, కారక్రమ నిర్వాహకుడు కె. గంగాధర్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ శమంత, డాక్టర్ శ్రీనివాస్, రాజేశ్వర్, రాధిక, అర్చన, పీఆర్.ఓ. డాక్టర్ దండుస్వామి, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేట ర్ డాక్టర్ రాజేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా

**డోపమ్స్ పోర్టల్ ద్వారా డ్రగ్ పెడ్లర్ల గుర్తింపు : కలెక్టర్, సీపీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. గత రెండు నెలల్లో పోలీసులు, ఎక్సైజ్ శాఖలు నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం తదితర మత్తుపదార్థాల వివరాలను అధికారులు సమీక్షించారు. యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైతే మాదకద్రవ్యాల రవాణా, విక్రయాల్లో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ కూడా అమలు చేస్తామని చెప్పారు. విద్యార్థుల్లో అవగాహన కలిగించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. కొంతమంది గర్భిణీ స్త్రీలు కూడా క్లోరోఫామ్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి హానికర పదార్థాలు కలిపిన కల్తీకళ్ళు సేవిస్తున్నట్లు సమాచారం అందిందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల స్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ అఫెండర్స్ ప్రొఫైలింగ్, ఎనాలిసిస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (డోపమ్) పోర్టల్ సహాయంతో డ్రగ్ పెడ్లర్లను, వినియోగదారులను పక్కాగా గుర్తిస్తున్నామని సీపీ సాయిచైతన్య తెలిపారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా మత్తుపదార్థాల రవాణా, విక్రయాలు గమనిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 1908కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, గుట్కా విక్రయాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, డీఎఫ్‌వో సుధాకర్, ఆర్టీవో దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (22-08-2025)_times of varha main (13-2).qxd 8/22/2025 9:13 AM Page 7



# స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తున్నారు




**జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి**

**లోకల్ ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో నిర్వహిస్తున్న స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తున్నారని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి ప్రశంసించారు. గురువారం స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాలలో మానసిక దివ్యాంగుల తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి హాజరై మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో మంచి ప్రగతిని సాధిస్తున్నారని, జాతీయస్థాయి యోగా కార్యక్రమంలో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని, అదే విధంగా ఈ సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం రోజు మానసిక వికలాంగులు పెరేడ్ గ్రౌండ్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరూ ప్రశంసలు పొందారని ఆమె చెప్పారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల్లో కూడా ఎంతో ప్రతిభ ఉంటుందని, ఆ ప్రజలను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చినట్లయితే వారు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లగలుగుతారని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఒక సర్వే నిర్వహించామని, 80 శాతం మంది పిల్లలు పుట్టగానే ఏడవలేదని, ఆ పిల్లల్లో ఏదో లోపం ఉందని గమనించి వారికి స్టిమ్యులేషన్ ఇచ్చినట్లయితే కావాల్సిన శిక్షణ ఇచ్చి వారిలోని వైకల్యాన్ని తగ్గించడానికి వీలవుతుందని ఆమె తెలిపారు. దివ్యాంగులు అభివృద్ధి చెందాలంటే తల్లిదండ్రుల బాధ్యత ఎక్కువగా ఉంటుందని ఆమె తెలిపారు. తల్లి గర్భంతో ఉన్నప్పుడు ఆధ్యాత్మిక చింతన, ఆధ్యాత్మిక సంగీతం ఎక్కువగా విన్నట్లయితే, అదేవిధంగా ఇంటి చుట్టూ పచ్చని చెట్లతో ప్రశాంతంగా ఉన్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానసిక వైద్య నిపుణులు, డాక్టర్ రవితేజ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి అవసరాలను తీర్చే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని ఆయన తెలిపారు. ఒక కుటుంబంలో వికలాంగుడు ఉంటే ఆ కుటుంబం ఎంతో ఆర్థిక భారానికి గురవుతుందని, అయినప్పటికీ వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తే వారు కూడా మామూలు పిల్లల్లాగా ఎదగ గలుగుతారని చెప్పారు. తల్లిదండ్రులు ఎప్పుడు నార్మల్ పిల్లలను, వికలాంగులను వేరుగా చూడరాదని, వికలాంగులకే ఎక్కువ శ్రద్ధ చూపించాలన్నారు. చాలామంది తల్లిదండ్రులు వీళ్లు పెరిగి పెద్దయి ఏమైనా ప్రభుత్వ ఉద్యోగాలు చేయాలా అనే నిర్లిప్త ధోరణితో వారిని నిర్లక్ష్యం చేస్తారని, అది చాలా ప్రమాదకరమన్నారు. అది వారి మానసిక స్థాయిని ఇంకా దిగజారుస్తుందని తెలిపారు. స్నేహ సొసైటీ జిల్లాలో దివ్యాంగుల కోసం మంచి కార్యక్రమాలు నిర్వహిస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల అభివృద్ధి గురించి మాట్లాడారు. అదేవిధంగా లోకల్ ప్రాజెక్ట్ కమిటీకి నూతనంగా ఎన్నికలు నిర్వహించి కొత్త కమిటీని ఎన్నుకున్నారు.

# పెద్దలపట్ల మనకున్న బాధ్యతను గుర్తు చేస్తుంది

**ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





సమాజ నిర్మాణంలో వృద్ధుల పాత్ర ఎంతో గొప్పదని, వారి అనుభవాలు మన భవిష్యత్తుకు పునాది అని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి అన్నారు. గురువారం ఎడపల్లిలోని రైతు వేదికలో జాతీయ సీనియర్ సిటిజన్ల దినోత్సవం సందర్భంగా మండల సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వృద్ధులను శాలువాలతో, మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా దత్తాత్రి మాట్లాడుతూ... వృద్ధుల సేవలను గుర్తించి, వారిని గౌరవించడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. వారి ఆరోగ్యం, ఆర్థిక అవసరాలను చూసుకోవడం, వారికి సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితాన్ని అందించడం మన బాధ్యత అని చెప్పారు. మన కుటుంబాల్లోని పెద్దలను ప్రేమతో పలకరించి, వారితో సమయం గడపడం ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. అనంతరం ఎడపల్లి మండల సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు పోల మల్కారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని సీనియర్ సిటిజన్ల కు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ ఫోరం అండగా ఉంటుందని అన్నారు. వృద్ధులు ఆస్తుల బదిలీలో సమస్యలు ఎదుర్కొన్నా, జీవనోపాధికి ఇబ్బందులు పడినా మండల,డివిజన్, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారానికి ఫోరం సభ్యులు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి రాజలింగం,కోశాధికారి వెంకట్ రెడ్డి, సన్మాన గ్రహీతలు, ఇతర ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌తో సమీక్ష నిర్వహించిన పోలీస్ కమిషనర్

**ఖలీల్ వాడిలో ట్రాఫిక్, రాంగ్ పార్కింగ్, సెల్లార్ పార్కింగ్ పై చర్చ**

**భవిష్యత్తులో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పార్కింగ్**

**త్వరలో సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు**

**నేటి నుంచి ఖలీల్ వాడిలో వన్ వే ఏర్పాటు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నేతృత్వంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ఖలీల్వాడిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతున్న సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వాహనాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో భాగ%శీ%గా ఈ సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ట్రాఫిక్, రాంగ్ పార్కింగ్, సెల్లార్ పార్కింగ్ మొదలగు విషయాల గురించి క్షుణ్ణంగా చర్చ జరిగింది. ప్రతి హాస్పటల్ సంబంధించిన వారు వారి పరిధిలో ఉన్న మెడికల్స్, పార్కింగ్ స్థలాలు, ఫుట్పాతులు, ఎంక్రోచ్మెంట్లు ( ఆక్రమణలు ), అంబులెన్స్ గురించి సంబంధిత డాక్టర్ల సూచనలు, సలహాల మేరకు విని, భవిష్యత్తులో వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం క్షుణ్ణంగా తెలియజేశారు. జిల్లాలోని అన్ని శాఖలను సమన్వయం పరుచుకుంటూ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కౌన్సిల్ భవిష్యత్తులో అన్ని రకాల సమస్యలపై తక్షణ పర్యవేక్షణ చేసి వాటి నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో రాజీవ్ గాంధీ ఆడిటోరియం పేడ్ పార్కింగ్ గా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 24 గంటల వరకు కారుకు 50 రూపాయలు, ఆటోకు 30 రూపాయలు, ద్విచక్ర వాహనానికి 20 రూపాయలు విధించడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యాన్ని హాస్పిటల్స్ కు వచ్చే పేషెంట్లు, వారి బంధువులకు తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మెడికల్ గైడ్లైన్స్ తూ . చా తప్పనిసరిగా పాటించాలని, సూచనలు ఎవరైనా పాటించని యెడల వారిపై ప్రభుత్వపరంగా గల జరిమానాలు, లైసెన్సుల రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజశ్రీ, అదనపు మునిసిపల్ కమిషనర్ రవి, ఐఎంఏ ప్రెసిడెంట్ అజ్జ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ఐఎంఏ సంబంధించిన డాక్టర్లు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయధికారి సిద్దిరామేశ్వర్...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి రైతుల కోసం ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి దరఖాస్తులను స్వీకరించే గడువు ఈనెల ఆగస్టు 31వరకు ఉందని ఎడపల్లి మండల వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పంటల దిగుబడిని పెంచుకోవడానికి,సాగు పనులను సులభతరం చేసుకోవడానికి ఈ పథకం చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ పథకం కింద చిన్న, సన్నకారు రైతులు,మహిళా రైతులు,అలాగే ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వబడుతు న్నాయని, ప్రభుత్వం వివిధ వ్యవసాయ పనిముట్లపై 40 నుండి 50శాతం వరకు రాయితీని అందిస్తోం దన్నారు. ఇందులో భాగంగా, ప్రతి నియోజకవర్గానికి 14రకాల యంత్ర పరికరాలను కేటాయించారని. ఇందులో చేతి పంపులు, పవర్ స్ప్రేయర్లు,రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్లు, ట్రాక్టర్‌తో నడిచే దుక్కి దున్ను పనులు, గడ్డి చుట్టే యంత్రాలు, విత్తనాలు చల్లే యంత్రాలు వంటివి ఉన్నాయని, రైతులు ఈ పథకం కింద రాయితీ పొందడానికి, అవసరమైన పత్రాలతో కూడిన దరఖాస్తు ఫారాన్ని నింపి, తమ సంబంధిత రైతు వేదికలో సమర్పించాలని వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్ సూచించారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, పాస్ పోర్ట్ సైజు ఫోటో వంటి పత్రాలు తప్పనిసరని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరింత సమాచారం కోసం రైతులు తమ గ్రామ రైతు వేదికలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని కోరారు.

# వినాయక శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలించిన షబ్బీర్ అలీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణంలో వినాయక శోభాయాత్ర రూట్ మ్యాప్ ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పరిశీలించారు. విద్యుత్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే విద్యుత్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని వినాయక ఉత్సవ ఊరేగింపులో అప్రమత్తంగా ఉండి విద్యుత్ తీగలను ఉత్సవ విగ్రహాలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. కేబుల్ వైర్లను తొలగించి రోడ్డు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి గణేష్ శోభ యాత్రలో ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

# రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ను కలిసిన నిజామాబాద్ క్లబ్ ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ ఎస్. వి. రామ్ ప్రసాద్ ను రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ అధికారిక పర్యటనలో భాగంగా వంశీ ఇంటర్నేషనల్ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్ అగర్వాల్, గోవింద్ ఝువర్, కోశాధికారి జుగల్ జాజు తోపాటు మాస్టర్ శ్రీనివాస్ రావు గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను బహుకరించారు.



# మార్కెటింగ్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మార్కెటింగ్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించాలని మార్కెటింగ్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బన్సీలాల్ అన్నారు. తెలంగాణలోని వివిధ మార్కెటింగ్ కమిటీ శాఖ లోని రిటైర్డ్ ఉద్యోగులకు ఈరోజు వరకు పెన్షన్లు జమ కాలేదని, ఇదే విధంగా నెలల తరబడి పెన్షన్లు పెండింగ్లో ఉంటున్నాయని, మార్కెటింగ్ కమిటీకి సంబంధించిన డబ్బు కొట్లాది రూపాయలు ప్రభుత్వం వద్ద ఉన్న రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రం నెలనెలా పెన్షన్లు చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని మార్కెటింగ్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బన్సీలాల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, నాయకులు పూర్ణచంద్ర రావు, బాలయ్య, శంకర్ గౌడ్ తెలిపారు. మార్కెటింగ్ కమిటీ ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను అమలు చేయాలని, నెల, నెలా పెన్షన్ను ట్రెజరీ నుంచి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వర్ని మండల కేంద్రంలో సి.పి.ఎస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / వర్ని




రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు మేనిఫెస్టోలోలు ఇచ్చిన విధంగా వెంటనే (సి.పి.ఎస్) కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి అనే డిమాండ్ తో పి.ఆర్.టి.యు సెప్టెంబర్ 1న నిర్వహించే ధర్నా పోస్టర్లను మండల కేంద్రం వర్నిలో ఆవిష్కరించారు. టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పి.ఆర్.టి.యు రాష్ట్ర శాఖ అధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట సి.పి.ఎస్, యు.పి.ఎస్ గుదిబండగా మారిందని, వారిని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి. కృష్ణా వరప్రసాద్, జె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సెప్టెంబర్ ఒకటి సిపిఎస్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్టియు చేపట్టిన మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సామాజిక భద్రత హాని కలిగిస్తున్న సిపిఎస్ ను, యుపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, వెంకట ప్రసాద్, సంతోష్, రవీందర్, రాజ్ కమల్, కిషన్, గోపాల్ పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ప్రాంతం పరిశీలించిన సబ్ కలెక్టర్..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో గణేష్ నిమజ్జనం చేసే ప్రాంతాలను గురువారం సబ్ కలెక్టర్ అధికారులు పరిశీలించారు. పూజ లందు కున్న గణేష్ లను పట్టణ శివారులోని పసుపు వాగు, శక్కర్ నగర్, జూనియర్ కళాశాల బావి లో నిమజ్జనం చేస్తారు. వీటిని సబ్ కలెక్టర్ తో పాటు తాసిల్దార్ విట్టల్ కమిషనర్ జాదవ్ కృష్ణ,పరిశీలించారు. గణేషులు నిమజ్జనం చేసే ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు.

# పట్టణంలో పనులు పరిశీలించిన సబ్ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని పాన్ గల్లీ లో చేపట్టిన పనులను సబ్ కలెక్టర్ వికాస్ మహాతో గురువారం పరిశీలించారు. గల్లీలో చేపట్టిన కల్వర్టు పనులను పరిశీలించారు. కాలనీలో ఇబ్బందులపై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. 15,16 వార్డులలో చేపట్టిన పనులను పరిశీలించారు. అయన వెంట కమిషనర్ జాదవ్ కృష్ణ, డిఈ యోగేష్,తదితరులు ఉన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
22-08-2025


# ఉద్యోగ, ఉపాధికి ఊతమందించేలా మెరుగైన శిక్షణ అందించాలి

**మహిళా శిశు వికాస కేంద్రం నిర్వాహకులకు కలెక్టర్ హితవు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఆర్మూర్



మహిళలు, యువతులకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యమైన శిక్షణ అందించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆర్మూర్ మండలం పెర్కిట్ లో కొనసాగుతున్న మహిళా, శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)లో కలెక్టర్ అధ్యక్షతన గురువారం సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పనితీరు గురించి సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఎం.పి.హెచ్.డబ్ల్యు), టైలరింగ్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్, బ్యూటీషియన్, కంప్యూటర్, ఐ.టీ సెక్టార్ తదితర కోర్సులలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని కోర్సులలో పూర్తి స్థాయిలో సీట్లు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనాథలు, ఒంటరి మహిళలు, స్వధర్ హోం లలో ఉండే వారు, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు, యువతులకు ప్రవేశాలలో ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ ఆఫ్ తెలంగాణా (డీ.ఈ.ఈ.టి)లో ఆన్లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. తద్వారా వివిధ పరిశ్రమలు, కార్పోరేట్ ఆసుపత్రులు, సంస్థలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు. టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి స్వయం ఉపాధి పొందేలా కుట్టు మిషన్ ల కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ, ప్రధాన మంత్రి రోజ్ గార్ యోజన వంటి పథకాల ద్వారా రుణ సదుపాయం పొందేలా తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. పెర్కిట్ లోని మహిళా, శిశు వికాస కేంద్రం భవనంతో పాటు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో కొనసాగుతున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన మరమ్మతు పనులు చేపట్టేందుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 63 వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న మహిళా ప్రాంగణం స్థలాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం అద్దె ప్రాతిపదికన అందించే ప్రతిపాదనలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ప్రాంగణానికి వచ్చే ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించాలని, ప్రాంగణం పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు ను ఆదేశించారు. సమావేశం అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి, వివిధ కోర్సులలో శిక్షణ పొందుతున్న వారికి పలు సూచనలు చేశారు. శిక్షణ పొందడమే కాకుండా, మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. సమావేశంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఇందిర, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగురావు, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ / ఆర్మూర్

ఆర్మూర్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రదేశంలో చెరువు వద్ద వినాయక ప్రతిమల నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. ప్రధాన రహదారి నుంచి చెరువు వరకు గల రోడ్డును, విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశంలోని వసతులను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రదేశంలోని హెచ్.టీ లైన్ విద్యుత్ స్తంభాలను తొలగించి, సురక్షిత ప్రాంతంలో అమర్చాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పోలీస్, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



# ఆర్మూర్ మినీ స్టేడియంను పరిశీలించిన ఇంచార్జ్ డివైఎస్ఓ


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఆర్మూర్ లోని మినీ స్టేడియం, ఇండోర్ స్టేడియం ను జిల్లా ఇన్చార్జ్ యువజన క్రీడల అధికారి బి. పవన్ కుమార్ పరిశీలించారు. ఆర్మూర్ క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడ మైదానాన్ని ఉన్నతీ కరిస్తామన్నారు. త్వరలో క్రీడ మైదానంలో వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో ప్లే ఫీల్డ్ ఏర్పాటు చేస్తావన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు గోపిరెడ్డి, బి. మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# 25న నిజామాబాద్ డివిజన్ మహాసభ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఈనెల 25 ఉదయం 10:30 గంటలకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ మహాసభ నిర్వహించడం ఉన్నట్లు అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ లోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్ హాజరవుతున్నారు. అనేక ముఖ్యమైన పెన్షనర్ల సమస్యల గురించి చర్చించటం జరుగుతుందన్నారు. దీనికి మన జిల్లా అధ్యక్షులు రామ్మోహన్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ వి ఎల్ నారాయణ, ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ హాజరవుతున్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిల్ నారాయణ, జిల్లా నాయకులు పురుషోత్తం, అమీదుద్దీన్, ఘంటా నరేందర్, సిర్ప లింగయ్య. బాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమావాస్య ఏర్పాట్లు పూర్తి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ లోని శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఈ నెల 23న వచ్చే అమావాస్య శనివారం సందర్భంగా భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఇన్‌ఛార్జి కార్యనిర్వహణాధికారి వేణు తెలిపారు. ఈ అమావాస్యకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని, వారి సౌకర్యార్థం ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన అష్టముఖి కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకుంటారని. ఈ కోనేరులో స్నానం చేయడం వల్ల సకల పాపాలు హరించబడతాయని ఆలయ ఈవో తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు కోనేరులో స్నానం చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే దర్శనం కోసం క్యూ లైన్లలో నిలబడాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎడపల్లి ఎస్సై రమ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.





# ఇందూరు జిల్లా పరిషత్ పైన కాషాయ జెండా ఎగురేస్తాం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందూరు జిల్లా పరిషత్ పైన కాషాయ జెండా ఎగురేస్తామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. ఇందూరు బీజేపీ జిల్లా కార్యాలయంలో మహాజన సంపర్క్ అభియాన్ జిల్లా సమావేశం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి ప్రతి ఇంటికి చేరుకుని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు మార్చి క్రెడిట్ తీసుకుంటోందని విమర్శించారు. రాబోయే ఎన్నికలకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, ఇందూరు గడ్డ మీద కాషాయం జెండా ఎగురేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ అర్వింద్ ధర్మపురి రెండు సార్లు సర్వే నిర్వహించారని, గెలుపు గుర్రాలకే టికెట్ వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుంది తప్ప వారికీ చేసింది ఏమి లేదన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి గా ఎన్ డి ఏ నుంచి బీసీ అభ్యర్థిని నిలబడితే కాంగ్రెస్ దిగజర్చి ఓడగొట్టాలని కంకణం కట్టుకుంది ఇంకా బీసీల మీద మీ కపట ప్రేమ ఆపండని, ఇప్పటికైనా బీసీ ల మీద రాజకీయం ఆపండి అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి బీజేపీ లక్ష్యం అన్నారు ప్రతి ఒక్కరు మీ గ్రామాల్లో వెంటనే మహాజన్ సంపార్క్ అభియాన్ పూర్తి చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎంపీ అర్వింద్ ధర్మపురి కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి, వారిని అండగా నిలుస్తున్నారని తెలిపారు. బలమైన బూత్ ఉంటే సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు గెలవగలమని, ఇందూరు జిల్లాలో జడ్పీ చైర్మన్ పదవీ కైవసం చేస్తామని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యేండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, పెద్దోళ్ల గంగారెడ్డి, గోపిడి స్రవంతి రెడ్డి, పోతనకర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరి దేవనపెల్లికి ఘనంగా వీడ్కోలు...

**విద్యారంగానికి నాలుగు దశాబ్దాల సేవలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో అంకితభావంతో సేవలందించిన శ్రీహరి దేవనపెల్లి ఉద్యోగ విరమణ ఓ మైలు రాయి అని డీఈఓ పార్శి అశోక్ కుమార్ అన్నారు ఈమేరకు మాక్లూర్ లోని ఎస్.ఆర్.గార్డెన్ హాల్లో వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన తన విద్యార్థులపై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ వారికి క్రీడా షర్ట్స్, ఐడీ కార్డులను డీఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డీఈఓ మాట్లాడుతూ... శ్రీహరి తన సుదీర్ఘ ప్రస్థానాన్ని ప్రత్యేక ఉపాధ్యాయుడిగా ప్రారంభించారని, ఆతర్వాత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడుగా వివిధ హోదాల్లో పనిచేశారన్నారు. ఆయన విద్యాశాఖలో అనేక కీలక బాధ్యతలు సైతం నిర్వర్తించారన్నారు.. జిల్లా విద్యా కార్యాలయంలో అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ గా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్యాశాఖ మంత్రికి అదనపు వ్యక్తిగత కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడికి అదనపు వ్యక్తిగత కార్యదర్శిగా కూడా సేవలందించారన్నారు. చివరిగా ప్రధానోపాధ్యాయుడిగా తన ప్రస్థానాన్ని ముగించారని చెప్పుకొచ్చారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ... తన విజయంలో విద్యార్థుల ప్రేమ, సహచర ఉపాధ్యాయుల ప్రోత్సాహం, సమాజం నుంచి లభించిన ఆదరణ కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. అలాగే, తన కుటుంబ సభ్యులు, స్నేహితులు అందించిన నిరంతర సహకారం తనకు ఎప్పుడూ బలంగా నిలిచిందని తెలిపారు. శ్రీహరి సేవలను ఈ కార్యక్రమానికి హాజరైనవారు గుర్తు చేసుకుంటూ, ఆయన రిటైర్మెంట్ జీవితం సుఖ సంతోషాల తో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, రాష్ట్ర గెజిటెడ్ టీచర్స్ అధ్యక్షులు గంగారెడ్డి, మండల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నివేదికపై చర్యలేంటి?

మొదటి పేజీ తరువాయి)..

ఏర్పాటు చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళిక, డిజైన్, నిర్మాణంపై కమిషన్ విచారణ చట్ట వ్యతిరేకంగా సాగింది. 2007లో ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మించాలని ఉమ్మడి ఏపీ సర్కార్ నిర్ణయించింది. మహారాష్ట్ర అభ్యంతరం చెప్పడంతో ముందుకు సాగలేదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ సంస్థతో సర్వే జరిగింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీల నిర్మాణాలతో కాళేశ్వరం లిఫ్ట్ ప్రాజెక్టుకు పిటిషనర్ కేసీఆర్ సీఎంగా ఉండగా క్యాబినెట్ ఆమోదం చెప్పింది.

# ప్రశాంత వాతవరణంలో పండుగ జరుపుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతియుతంగా జరుపుకోవాలని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బోధన్ పట్టణంలోని మహాలక్ష్మీ కల్యాణ మండపంలో గణేశ్ మండలి నిర్వాహకులతో గురువారం పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..గణేశ్ మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టొద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. పోలీసులు నిరంతరం గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటు లో ఉంటామని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందరు కలిసిమెలిసి పండుగ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట నారాయణ, ట్రాన్స్కో శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సార్వజనిక్ కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# 'రక్తదాతలను అభినందించిన రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్'

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన క్లబ్ సభ్యులను 3150 రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్. వి. రామ్ ప్రసాద్ అభినందించారు. గత మే నెలలో జరిగిన రక్తదాన శిబిరంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ సభ్యులు సుమారు 22 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్ష కార్యదర్శులు పాకాల నరసింహారావు, గంజి రమేష్, రంజిత్ సింగ్ ఠాకూర్, తాటిపాముల సూర్య ప్రకాష్, చక్రధర్, రాంప్రసాద్, శేఖర్, బంగారు వీర బ్రహ్మం, పద్మ శ్రీనివాస్, సంతన్న, వాసు, ఎస్, శ్రీనివాస్, గౌరీ శంకర్, లష్కర్ శంకర్, న్యాలం గిరీష్ కుమార్, డాక్టర్ కులకర్ణి, సుజన్ రెడ్డి, చంద్రశేఖర్, సురేష్, గోవర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999